ప్రెస్ రిలీజ్. తేది: 07.10.2021

మునిసిపల్ రోడ్ల ను ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపడితే ఎన్ఫోర్స్మెంట్ బృందానికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ గది లో టీఎస్ బి పాస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి లేకుండా భవనాలు నిర్మిస్తే యజమానులకు జరిమానా విధించాలని సూచించారు. భవనాలను తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. నిబంధనలకు అనుగుణంగా లేని భవనాల పనులను నిలుపుదల చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిణి శైలజ, కామారెడ్డి , బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్లు దేవేందర్, రమేష్ కుమార్, జగ్జీవన్, అధికారులు పాల్గొన్నారు.

Dpro..Kamareddy.